# మొబైళ్లను సీఈఐఆర్‌తో గుర్తించొచ్చు

- ఎస్పీ అశోక్‌కుమార్ • 102 సెల్‌ఫోన్లు బాధితులకు అందజేత



సెల్ ఫోన్లను చూపుతున్న బాధితులు

జగిత్యాల కలెక్టరేట్, మే 2 : మొబైల్ ఫోన్‌ను పోగొట్టుకున్నా, చోరీకి గురైనా సీఈఐఆర్ అప్లికేషన్ సాయంతో సులభంగా గుర్తించి, రికవరీ చేయొచ్చని ఎస్పీ అశోక్‌కుమార్ సూచించారు. సీఈఐఆర్ అప్లికేషన్ ద్వారా రికవరీ చేసిన రూ. 20 లక్షల విలువైన 102 మొబైల్ ఫోన్లను ఎస్పీ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో బాధితులకు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మొబైల్ ఫోన్ల మిస్సింగ్, చోరీకి గురైన వాటిని త్వరగా స్వాధీనం చేసుకునేందుకు జిల్లా కేంద్రంలో ఇన్‌స్పెక్టర్ స్థాయి అధికారి ఆధ్వర్యంలో ఆర్ఎస్సై, హెడ్ కానిస్టేబుల్, ఇద్దరు కానిస్టేబుళ్లతో టీంను ఏర్పాటు చేశామని, www.ceir.gov.in ద్వారా మొబైల్ ఫోన్లను రికవరీ చేస్తున్నామన్నారు. సీఈఐఆర్ అప్లికేషన్ ద్వారా జిల్లాలో ఇప్పటి వరకు 986 మొబైల్ ఫోన్లను రికవరీ చేసినట్లు తెలిపారు. సీఈఐఆర్ అప్లికేషన్ వినియోగం, అవశ్యకతపై జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. మొబైల్ ఫోన్ దొరికిన పక్షంలో సమీపంలోని పోలీస్‌స్టేషన్‌లో అప్పగించాలని లేదా సంబంధిత వ్యక్తికి ఫోన్ చేసి, మొబైల్‌ను అప్పగించాలన్నారు. మొబైల్ ఫోన్లను రికవరీ చేయడంలో ప్రతిభ చూపిన ఇన్‌స్పెక్టర్ రఫీక్ ఖాన్, ఆర్ఎస్సై కృష్ణ, హెడ్ కానిస్టేబుల్ మహమూద్, కానిస్టేబుల్ మల్లేశం, అజర్ యాకూబ్‌ను ఎస్పీ అభినందించారు. పోగొట్టుకున్న మొబైళ్లను గుర్తించి, తిరిగి అప్పగించిన ఎస్పీ అశోక్‌కుమార్, పోలీసులకు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు.

**సైబర్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..**

సైబర్ నేరాలు, సైబర్ నేరగాళ్లపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పలు విధాలుగా బురిడీ కొట్టించి ఆన్‌లైన్‌లో డబ్బులు దండుకుంటున్నారని, ఫేక్ ఫోన్ కాల్స్‌కు, మెసేజ్‌లు, లింకులకు స్పందించవద్దన్నారు. ఎవరికీ వ్యక్తిగత వివరాలను షేర్ చేయొద్దని సూచించారు. సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930కు ఫోన్ చేయాలని లేనిపక్షంలో సమీపంలో ఉన్న పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీ కోర్ సీఈఐఆర్ టీం ఇన్‌స్పెక్టర్ రఫీక్ ఖాన్, ఆర్ఎస్సై కృష్ణ, హెడ్ కానిస్టేబుల్ హెడ్ కానిస్టేబుల్ మహమూద్, కానిస్టేబుల్ మల్లేశం, అజర్ యాకూబ్ పాల్గొన్నారు.

## న్యాయవాదుల సమస్యల పరిష్కారాకి కృషి



బార్ కౌన్సిల్ ఉపాధ్యక్షుడికి అంబేద్కర్ చిత్రపటాన్ని అందజేస్తున్న విజయ్‌కుమార్

కోరుట్ల, మే 2: న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని రాష్ట్ర బార్ కౌన్సిల్ ఉపాధ్యక్షుడు కుంచ సునీల్ గౌడ్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని కోరుట్ల బార్ అసోసియేషన్ సభ్యులను ఆయన మర్యాద పూర్వకంగా కలిశారు. ఇటీవల అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన బైరి విజయ్‌కుమార్‌తో పాటు నూతన కార్యవర్గానికి ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, న్యాయవాదుల హక్కుల రక్షణ కోసం ప్రొటెక్షన్ యాక్ట్ తీసుకురావడం కోసం కృషి చేస్తానన్నారు. న్యాయవాదుల సంక్షేమానికి బార్ కౌన్సిల్ అమలు చేస్తున్న వివిధ పథకాలను ఆయన వివరించారు. అనంతరం బార్ కౌన్సిల్ ఉపాధ్యక్షుడికి ఆసోసియేషన్ తరుపున జ్ఞాపికను, బీఆర్ అంబేద్కర్ చిత్ర పటాన్ని అందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షుడు కస్తూరి రమేశ్, జాయింట్ సెక్రటరీ చిలివేరి రాజశేఖర్, కోశాధికారి చింతకింది ప్రేమ్, సీనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గోనే సదానంద్ నేత, లేడీ రిప్రజెంటేటివ్ అంబల్ల నాగ నిర్మల, స్పోర్ట్స్, కల్చరల్ సెక్రటరీలు ఫసిమొద్దీన్, సుతారి నవీన్, జూనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ రాసభక్తుల రాజశేఖర్, సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

★I, GEDELA JAYALAXMI w/o. GEDELA SHANKAR RAO, R/o. H.No. 21-2-93/6, Ex-servicemen colony, Gouthami Nagar, Mdl: Ramagundam, Dist: Peddapalli, TG, have changed my name from K JAYALAKSHMI D/o. SRINIVAS RAO to GEDELA JAYALAXMI w/o. GEDELA SHANKAR RAO for all purpose.
NTK-000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

### విద్యార్థికి సన్మానం

మేడిపల్లి, మే 2 : భీమారం మండలం రాగోజిపేటకు చెందిన చిలువేరి విదూష 10వ తరగతిలో 568 మార్కులు సాధించి, ప్రథమ స్థానంలో నిలిచింది. కాగా, అంబేద్కర్ సంఘాల మండలాధ్యక్షుడు డీ గంగాధర్, చిలువేరి వెంకటేశ్ శుక్రవారం విధూషను శాలువాతో సన్మానించారు. అంబేద్కర్ యువజన సంఘం ఉమ్మడి మేడిపల్లి మండలాధ్యక్షుడు బీ దీపక్ భారత రాజ్యాంగ పుస్తకాన్ని బహుమతిగా అందించారు. మాజీ ఎంపీపీ మకిలి ఇజ్రాయిల్, నాయకులు బాలుసాని మారుతి గౌడ్, శంకర్, తిరుపతిరెడ్డి, కుమారస్వామి, జగన్, గణేశ్, చిలివేరి రవి, తాండ్ర గణేశ్, ప్రమోద్, శేఖర్, మల్లారెడ్డి, రాజయ్య, ప్రశాంత్, గంగాధర్, శ్రీను, అంజి, రాజన్న, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

### వృద్ధురాలిని కుటుంబ సభ్యులకు అప్పగింత

జగిత్యాల రూరల్, మే 2: మండలంలోని శ్రీరాములపల్లికి చెందిన వేల్పుల భూదవ్వను బుధవారం సఖీ సెంటర్‌లో ఉంచారు. వివరాలు తెలుసుకొని వృద్ధురాలి కుటుంబ సభ్యులను గుర్తించి, నర్సింగాపూర్ గ్రామానికి చెందిన వృద్ధురాలి కుమార్తె ఈశ్వరీ-రాజయ్యను శుక్రవారం పిలిపించి అధికారులు కౌన్సిలింగ్ ఇచ్చి అప్పగించారు. తల్లిదండ్రులపై ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అధికారి కొండయ్య, పాల్గొన్నారు.

### దూలూరులో బ్రహ్మోత్సవాలు

కథలాపూర్, మే 2 : మండలంలోని దూలూరులో సీతారామచంద్ర స్వామి బ్రహ్మోత్సవాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. విప్ ఆది శ్రీనివాస్, బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీ నరసింహరావు, వేములవాడ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ సీనియార్ నాయకులు ఏనుగు మనోహర్‌రెడ్డి స్వామి వారిని దర్శించుకొని పూజలు చేశారు. సీతారామచంద్రస్వామి ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, ఆండాలమ్మ, నాయకులు గంగాధర్, రాజరెడ్డి, వెంకటేశ్వర్‌రావు, మహేశ్, శ్రీనివాస్, రాజేందర్, గంగాధర్, రమేశ్ గౌడ్, రాజేందర్ పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్య అందించాలి

- కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్
- ఇంటర్ పరీక్ష ఫలితాలపై అసంతృప్తి



మాట్లాడుతున్న కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల

కోరుట్ల, మే 2 : విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాల్సిన బాధ్యత అధ్యాపకులపై ఉందని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల సూచించారు. శుక్రవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్, అధ్యాపకులతో ఇంటర్ మీడియట్ పరీక్షా ఫలితాలపై ఎమ్మెల్యే సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో నియోజకవర్గంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు ఆశించిన స్థాయిలో ఉత్తీర్ణత సాధించకపోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వ కళాశాలలో నిష్ణాతులైన అధ్యాపకులు ఉన్నా విద్యార్థులు వెనుకబడిపోవడానికి కారణాలను అన్వేషించాలన్నారు. మల్లాపూర్ మండలానికి చెందిన ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు కేవలం ఐదు శాతం ఉత్తీర్ణత సాధించడంపై అధ్యాపకులను మందలించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అధ్యాపకుల బోధన తీరుపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులను గాడిలో పెట్టాల్సిన బాధ్యత అధ్యాపకులపై ఉందని నొక్కి చెప్పారు. విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా అధ్యాపకులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు తీసుకోవాలన్నారు. విద్యార్థుల నడవడికపై తల్లిదండ్రులకు సూచనలు అందిస్తూ జవాబుదారీగా నిలవాల్సిన బాధ్యత అధ్యాపకులపై ఉందన్నారు. అధ్యాపకులు తమ విద్యాబోధనలో ఎలాంటి లోపం లేదని విద్యార్థులు కళాశాలకు సక్రమంగా హాజరు కావడం లేదని, కళాశాలలో మౌలిక సదుపాయాలు లేవని పలువురు అధ్యాపకులు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించాలని సూచించారు. సమస్యల పరిష్కారానికి తన వంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా అధ్యాపకులు కృషి చేయాలని సూచించారు. సమావేశంలో జిల్లా నోడల్ అధికారి నారాయణ, కోరుట్ల, మెట్‌పల్లి, ఇబ్రహీంపట్నం, మల్లాపూర్ మండలాలకు చెందిన ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు పాల్గొన్నారు.




విద్యార్థులను సన్మానిస్తున్న జీర్డ్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు ఆనంద్‌కుమార్

## ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు సన్మానం

మేడిపల్లి, మే 2 : భీమారం మండల కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు 10వ తరగతిలో 500 మార్కులకుపైగా సాధించినవారిని, ఉపాధ్యాయ బృందాన్ని శుక్రవారం జీర్డ్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు అంగడి ఆనంద్‌కుమార్ శాలువాతో సన్మానించారు. ప్రధానోపాధ్యాయుడు జవ్వాజీ అశోక్, నాయకులు పుప్పాల కొమురయ్య, నరేశ్, సంజీవ్, సుధీర్, ప్రశాంత్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి,మే 2 : పదో తరగతి పరీక్షా ఫలితాల్లో ఉత్తమ మార్కులతో ప్రతిభ చూపిన మెట్‌పల్లి పట్టణంలోని నాలుగో వార్డుకు చెందిన గన్నారపు వర్షిత్‌ను శుక్రవారం బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్ అంగడి పురుషోత్తం శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. భవిష్యత్తులోనూ ఉత్తమ ఫలితాలు సాధించి ఉన్నత స్థానానికి చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వేసవి శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

కోరుట్ల, మే 2: విద్యార్థులు వేసవి శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాధికారి గంగుల నరేశం సూచించారు. శుక్రవారం పట్టణంలోని కల్లూరు రోడ్డు గడి ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన సమ్మర్ క్యాంపును ఎంఈవో పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అల్పాహారాన్ని అందజేశారు. 15 రోజులు జరిగే వేసవి శిబిరంలో విద్యార్థులకు చదువుతో పాటూ వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కృష్ణమోహన్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజు, ఉపాధ్యాయులు పూర్ణచందర్ పాల్గొన్నారు.

## పద్మశాలీ సంఘం ప్రతినిధులకు సన్మానం



పద్మశాలీలను సత్కరిస్తున్న సంఘం నాయకులు

కోరుట్ల, మే 2: పట్టణంలోని పద్మశాలీ కులోన్నతి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఇటీవల వివిధ రంగాల్లో పదవులను అలంకరించిన కుల సంఘం సభ్యులకు ఆత్మీయ సత్కారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పదవులు పొందిన వారిని శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుంటుక చంద్ర ప్రకాశ్, ఆడెపు మధు, కస్తూరి రమేశ్, చింతకింది ప్రేమ్‌కుమార్, గోనె రాజేశ్, తడుక సత్యనారాయణ, కటుకం దివాకర్, గుంటుక ప్రసాద్, జిల్లా ధనుంజయ్, గడ్డం మధు, ముల్క ప్రసాద్ పాల్గొన్నారు.

## వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు వెనక్కి తీసుకోవాలి



నిరసన తెలుపుతున్న మైనార్టీ నాయకులు

కోరుట్ల, మే 2: వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును వెనక్కి తీసుకోవాలని మైనార్టీ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని మసీదుల వద్ద ప్రత్యేక ప్రార్థనల అనంతరం ముస్లింలు నల్ల రిబ్బన్ ధరించి వక్ఫ్ బోర్డు బిల్లుకు వ్యతిరేకంగా ప్లకార్డులు ప్రదర్శిస్తూ కార్గిల్ చౌక్ నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా మైనార్టీ నాయకులు మాట్లాడుతూ, వక్ఫ్ అమెండ్‌మెంట్ బిల్లు పేరుతో కేంద్ర ప్రభుత్వం కక్ష పూరితంగా వ్యవహరిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం మతాల మధ్య చిచ్చు పెడుతుందని విమర్శించారు. రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ వక్ఫ్ సవరణ బిల్లును ఆమోదం తెలుపడం దుర్మార్గమన్నారు. అనంతరం ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు, వివిధ మసీదుల కమిటీ సభ్యులు, మౌలానాలు, మౌజన్లు, ఇమామ్‌లు, మత గురువులు, మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## కులగణన చేపట్టడం ప్రభుత్వ విజయం

కథలాపూర్, మే 2 : దేశంలో జనాభా లెక్కలతో పాటు కులగణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడం ప్రభుత్వ విజయమని ప్రభుత్వవిప్ ఆదిశ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో చేపట్టిన రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం రైతు వేదికలో 21 మందికి కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయశాఖ అధికారి భాస్కర్, మార్కెట్ కమిటీ చైర్మన్ నారాయణరెడ్డి పాల్గొన్నారు.

## విద్యుత్ భద్రతా వారోత్సవాలు

కోరుట్ల రూరల్, మే 2 : కోరుట్ల సబ్ డివిజన్ పరిధిలో ఈ నెల 7 వరకు విద్యుత్ భద్రతా వారోత్సవాలు నిర్వహిస్తున్నామని విద్యుత్ సూపరింటెండింగ్ ఇంజినీర్ సాలియా నాయక్ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణ శివారులోని శివసాయి గార్డెన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, విద్యుత్ ప్రమాదాల నివారణ, ప్రమాదాలను సమర్థవంతంగా తగ్గించడానికి అన్ని అంశాల్లో భద్రతకు ప్రాధాన్యత ఇస్తున్నామని నిరంతర శిక్షణ భద్రత పద్ధతులను బలోపేతం చేయడం చేస్తున్నామన్నారు. కోరుట్ల సబ్ డివిజన్ పరిధిలో కోరుట్ల, కోరుట్ల రూరల్, మేడిపల్లి, కథలాపూర్ మండలాల్లో ఏవైనా విద్యుత్ సమస్యలుంటే భద్రతా వారోత్సవాల్లో పరిష్కరించుకోవాలన్నారు. లేదా టోల్ ఫ్రీ నంబర్ 1912ను సంప్రదించాలన్నారు. ఈ మేరకు ఆయన సిబ్బందితో కలిసి గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి డీఈ గంగారాం, కోరుట్ల ఏడీఈ రఘుపతి, ఏఈలు శ్యాం, సత్యనారాయణ, శ్రీనివాస్,దివాకర్, భూమేశ్వర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



వివరాలు తెలుకుంటున్న రామ్మోహన్

### ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలి

జగిత్యాల రూరల్, మే 2 : ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలని తహసీల్దార్ రామ్మోహన్ సూచించారు. శుక్రవారం జగిత్యాల అర్బన్ మండలంలోని ధరూర్ గ్రామంలోని ఐకేపీ సెంటర్‌ను ఆకస్మికంగా తనికీ చేసి, వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ధాన్యం వివరాలు ట్యాబ్‌లో నమోదు చేయాలని, తేమశాతం వచ్చిన వెంటనే ధాన్యం కొనుగోలు చేయాలని సూచించారు. ఏపీఎం గంగాధర్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

### 26 వేల క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు

పెగడపల్లి, మే 2 : పెగడపల్లి మండల సెర్ప్ (ఐకేపీ) ఆధ్వర్యంలో శుక్రవారం వరకు 26 వేల క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేసినట్లు మండల సెర్ప్ ఏపీఎం సమత ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని 10 గ్రామాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తున్నట్లు వివరించారు. తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించడంతో పాటు, కొనుగోలు వివరాలను రైతుల వారీగా ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నట్లు తెలిపారు.


### 'అభయ హస్తాలు' అందజేత

మారుతీనగర్, మే 2 : మెట్‌పల్లి పట్టణంలోని త్రిశక్తి ఆలయంలో వైశాఖమాస శుక్రవారాన్ని పురస్కరించుకొని ఆలయంలో పండితులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ద్యావనపెల్లి కార్తీక్-లావణ్య దంపతులు సరస్వతీమాతకు, చెన్ననారాయణ-విజయ దంపతులు దుర్గామాతకు, కట్కం శ్రీనివాస్-అరుణ దంపతులు, రాంపల్లి వినోద్-వెన్నెల దంపతులు లక్ష్మీదేవి అమ్మవారికి సుమారు 50 తులాల వెండితో తయారు చేసిన అభయ హస్తాలను త్రిశక్తి ఆలయ అధ్యక్షుడు ద్యావనపల్లి రాజారాం, ఆలయాభివృద్ధి కమిటీ సభ్యులకు వారు అందజేశారు. ఆలయాభివృద్ధికి సభ్యులు, భక్తులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

### ఘనంగా జగద్గురు ఆదిశంకరాచార్యుల జయంతి

ధర్మపురి, మే 2: జగద్గురు ఆదిశంకరాచార్యుల జయంతి సందర్భంగా ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానంలో ఆదిశంకరాచార్యులు, శారదాదేవికి శుక్రవారం పండితులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం పాలకమండలి చైర్మన్ జక్కు రవీందర్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, అర్చకులు విశ్వనాథశర్మ తదితరులు ఉన్నారు.

### పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

జగిత్యాల, మే 2 : కార్మికుల హక్కుల రక్షణ కోసం దేశవ్యాప్త సమ్మె నిర్వహిస్తున్నట్లు సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి పుప్పాల శ్రీకాంత్ తెలిపారు. ఈ నెల 20వ తేదీన నిర్వహించే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెపోస్టర్‌ను జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి పుప్పాల శ్రీకాంత్ మాట్లాడుతూ, సమ్మె జయప్రదానికి కార్మికవర్గం మరింత పట్టుదలతో పోరాటాలను ఉధృతం చేయాలన్నారు. సీఐటీయూ జిల్లా కో-కన్వీనర్ కోమటి చంద్రశేఖర్, అంగన్‌వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు రజిత జిల్లా కార్యదర్శి స్వప్న, సీఐటీయూ జిల్లా నాయకులు వెంకటాచారి, శేఖర్, వినోద్, సత్తయ్య పాల్గొన్నారు.

# రైతు ఆత్మహత్య

- తన భూమిని ఇతరులు ఆక్రమించడంతో మనస్తాపం
- పురుగులమందు తాగి బలవన్మరణం
- జగిత్యాల రూరల్ మండలం పొరండ్లలో విషాదం



మల్లారెడ్డి (ఫైల్)

జగిత్యాల రూరల్, మే 2: తన భూమిని కొందరు ఆక్రమించడంతో మనస్తాపం చెంది ఓ రైతు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ విషాదకర ఘటన జగిత్యాల రూరల్ మండలం పొరండ్ల గ్రామంలో చోటుచేసుకున్నది. బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన ప్రకారం.. పొరండ్ల గ్రామానికి చెందిన పడిగెల మల్లారెడ్డి(45)కి పోచమ్మ ఆలయం వద్ద ఎకరంనర వ్యవసాయ భూమి ఉన్నది. గత నెల ఏప్రిల్ 27న సదరు భూమిని చదును చేయడానికి మల్లారెడ్డి వెళ్లగా ఆరుగురు (గంగరెడ్డి, జనార్దన్‌రెడ్డి, రాజిరెడ్డి, రాజవ్వ, రమ, లచ్చవ్వ) అక్కడి చేరుకున్నారు. ఈ భూమి తమదేనని, మరోసారి ఇక్కడికి వస్తే చంపేస్తామని బెదిరించడంతో మానసికంగా కుంగిపోయాడు. ఈ క్రమంలో గురువారం పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు కరీంనగర్‌లోని ఓ దవాఖానకు తరలించగా, చికిత్స పొందుతూ మృతిచెందాడు. భూ ఆక్రమణలో పలుమార్లు పోలీసులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని బాధిత కుటుంబ సభ్యులు వాపోయారు. నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ ఎదుట శుక్రవారం బాధిత కుటుంబ సభ్యులు, బంధువులు నిరసన తెలిపారు. 20ఏండ్ల నుంచి వారికి భూతగాదాలు ఉన్నాయని, ఇప్పటివరకు తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని, పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని జగిత్యాల రూరల్ సీఐ కృష్ణారెడ్డి తెలిపారు. మల్లారెడ్డి భార్య అనూష ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు జగిత్యాల రూరల్ పోలీసులు తెలిపారు.



కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న రఘువరన్

## ధాన్యం కొనుగోళ్లలో రైతులను ఇబ్బందులు పెట్టొద్దు

**జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి రఘువరన్**

సారంగాపూర్, ఏప్రిల్ 15 : ధాన్యం కొనుగోళ్లలో రైతులను ఇబ్బందులు పెట్టొద్దని జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి రఘువరన్ అన్నారు. శుక్రవారం మండలంలోని కోనాపూర్, లక్ష్మీదేవిపల్లి, రేచపల్లి, లచ్చనాయక్ తండా, పోతారం, బట్టపల్లి గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి వివరాలడిగి తెలుసుకున్నారు. సెంటర్లలో రైతులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోల్లు చేపట్టాలన్నారు. ఆయా సెంటర్లలో దాన్యం కొనుగోల్లు, తరలింపు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. రైతులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వహిదుద్దిన్, ఏపీఎం రాజయ్య, ఆర్ఐ వెంకటేశ్, సెంటర్ల నిర్వాహకులు పాల్గొన్నారు.

## మొక్కలను సంరక్షించాలి



మొక్కలకు నీరు పడుతున్న మున్సిపల్ కమిషనర్ మోహన్

మెట్‌పల్లి టౌన్ , మే 2 : పట్టణంలోని ప్రధాన రహదారి మధ్యలోని డివైడర్‌పై నాటిన మొక్కలకు రెండు పూటలా నీరందించాలని మున్సిపల్ కమిషనర్ మోహన్ సిబ్బందికి ఆదేశించారు. వన మహోత్సవంలో భాగంగా శుక్రవారం పట్టణంలోని ప్రధాన రహదారి మధ్యలోని డివైడర్‌పై నూతనంగా మొక్కలను నాటి నీరు పట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దడానికి పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు ఏఈ తిరపతి, ఇన్‌చార్జి సానిటరీ ఇన్‌స్పెక్టర్ రత్నాకర్, ఎన్విరాన్మెంట్ ఇంజినీర్ మారు విష్ణువర్ధన్, ముజీబ్, నిజాం, అశోక్, నరేశ్, హరితహారం సిబ్బంది పాల్గొన్నారు.

## రాజరాంపల్లిలో ఉచిత పశువైద్య శిబిరం

పెగడపల్లి, మే 2 : రాజరాంపల్లిలో శుక్రవారం మండల పశువైద్య శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన 106 పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసినట్లు మండల పశు వైద్యాధికారి హేమలత తెలిపారు.పశువైద్య సిబ్బంది మతిన్, శంకరయ్య, నర్సయ్య ఉన్నారు.

## ఫీల్డ్ అసిస్టెంట్ల జీతాలు చెల్లించాలి

జగిత్యాల, మే 2 : ఉపాధిహామీ పథకంలో పనిచేస్తున్న తమకు నాలుగు నెలలుగా జీతాలు చెల్లించకపోవడంతో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటు న్నామని జిల్లా ఫీల్డ్ అసిస్టెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు గడ్డం రమేశ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు పీడీ రఘువరణ్‌కు గడ్డం రమేశ్ ఆధ్వర్యంలో ఫీల్డ్ అసిస్టెంట్లు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. పీడీ స్పందిస్తూ సంబంధిత కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి తొందరలోనే జీతాలు వచ్చేలా చూస్తానన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నం రాజాగౌడ్, గోనపల్లి మహేశ్, లక్మణ్, తిరుపతి, రేవతి, జిల్లా ఫీల్డ్ అసిస్టెంట్ కార్యవర్గం పాల్గొన్నారు.

## కొచ్చెరువు మత్తడి పరిశీలన

కథలాపూర్, మే 2 : మండలంలోని గంభీర్‌పూర్ గ్రామ శివారులోని కొచ్చెరువు మత్తడి శిథిలావస్థలో ఉండగా నీటి పారుదల శాఖ కరీంనగర్ ఎస్ఈ రమేశ్ శుక్రవారం పరిశీలించారు. గతేడాది రూ.39 లక్షల నిధులు మంజూరు కాగా, నిధులు సరిపోవని పనులు చేపట్టలేదు. శిథిలావస్థలో ఉన్న మత్తగిని పూర్తిగా తొలగించి నిర్మిస్తే సమస్య శాశ్వతంగా పరిష్కారమవుతుందని రైతులు అభిప్రాయపడ్డారు. మత్తడి నిర్మాణానికి రూ. 50 లక్షలతో ప్రతిపాదనలు తయారు చేస్తామని అధికారులు తెలిపారు. ఆయన వెంట ఈఈ అమరేందర్‌రెడ్డి, డీఈ ప్రశాంత్, ఏఈ నవీన్, రాజు, నాయకులు గంగాధర్, పోతు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## 'కస్తూర్బా'లో అడ్మిషన్లు ప్రారంభం

సారంగాపూర్, మే 2 : మండలంలోని తుంగూర్‌లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో 6వ తరగతి నుంచి 8వ తరగతి వరకు అడిషన్లు జరుగుతున్నాయని ఎస్‌వో రజిత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కస్తూర్బా గాంధీ విద్యాలయంలో ప్రతి రోజూ ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు అడ్మిషన్లు తీసుకుంటున్నట్లు తెలిపారు. విద్యార్థులు ఆధార్‌కార్డుతో వచ్చి అడ్మిషన్లు తీసుకోవాలన్నారు.

## వేసవి శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

ఇబ్రహీంపట్నం, మే 2: మండలంలోని గోదూర్, ఇబ్రహీంపట్నంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలోని విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించే వేసవి శిక్షణ శిబిరాలను శుక్రవారం ప్రారంభించారు. విద్యార్థులు నైపుణ్యతలను పెంపొందించుకోవడానికి ఈ శిబిరం ఉపయోగపడుతుందని, విద్యార్థుల త ల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాధికారి బం డారి మధు సూచించారు. ఆయా కార్యక్రమాల్లో మాజీ సర్పంచ్ సోమ ప్రభాకర్, మాజీ ఎంపీపీ జాజాల భీమేశ్వరీ-జగన్‌రావు, ప్రముఖ న్యాయవాది కోటగిరి వెంకటస్వామి, ఏఏపీసీ చైర్ పర్సన్ వొల్లాల సునీత, రాజేశ్, సంజీవ్, చిన్నయ్య, ప్రేమ్‌కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మధు